సంపుటి :03 | సంచిక :59 | పేజీలు :06 | www.aksharadarbar.com

# అక్షర దర్బార్

Voice of the People

గురువారం 16, ఏప్రిల్ 2026

వెల ₹5

## గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ క్లీన్ స్వీప్

- కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ప్రజలు గుణపాఠం చెపుతారు
- వర్షాకాలంలో వరంగల్ నగరం చెరువును తలపిస్తుంది
- అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు



# పరకాలలో సినీ ఫక్కీలో భర్త హత్య..

- ప్రియుడితో కలిసి ట్రాక్టర్ మెకానిక్ సుమన్‌ను అంతం చేసిన లావణ్య
- అక్రమ సంబంధమే కారణం.. హత్య తర్వాత బతికున్నట్లు సెల్‌ఫోన్‌లో స్టేటస్!
- గతంలో రెండుసార్లు విఫలమై.. మూడోసారి ములుగు జిల్లాలో ఘాతుకం

భార్యే సూత్రధారి!



పరకాల పట్టణంలో సినీ కథను తలపించే విధంగా భార్య చేత భర్త హత్యకు గురైనట్టు వెలుగులోకి వచ్చిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సీఎస్ఐ కాలనీకి చెందిన మడికొండ సుమన్ (30), ట్రాక్టర్ మెకానిక్ గా జీవనం సాగిస్తున్నాడు. అతని భార్య లావణ్యకు నరేష్ అనే వ్యక్తితో అక్రమ సంబంధం ఉన్నట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. మృతునికి ఇద్దరు కూతుళ్లు.ఈ నేపథ్యంలో మార్చి 3న సుమన్ ను నిర్మానుష ప్రాంతానికి తీసుకెళ్లిన లావణ్య, తదుపరి రోజు అతని సెల్ ఫోన్ లో బ్రతికున్నట్లుగా స్టేటస్ పెట్టినట్లు తెలిసింది. అయితే మార్చి 6న ఏమి తెలియనట్లుగా ఇంటికి చేరుకోవడంతో మృతుడి తండ్రి సాంబయ్యకు అనుమానం కలిగింది. దీంతో మార్చి 8న పరకాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గతంలో కూడా రెండు సార్లు హత్యకు ప్రయత్నాలు చేసి విఫలమైనట్లు కుటుంబ సభ్యులు తెలుపుతున్నారు. చివరగా ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చలువాయి గ్రామ ప్రాంతంలో హత్య చేసినట్లు విశ్వాసనీయ సమాచారం.కేసును నమోదు చేసిన పోలీసులు పలు కోణాల్లో దర్యాప్తు చేపట్టగా, బుధవారం లావణ్య తన భర్తను హత్య చేసినట్లు ఒప్పుకున్నట్టు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ హత్యలో ఆమె ప్రియుడు నరేష్, తమ్ముడు రాజు కూడా సహకరించినట్లు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన పరకాలలో ఒక్కసారిగా చర్చనీయాంశంగా మారగా, మృతుడి బంధువులు పెద్ద సంఖ్యలో పోలీస్ స్టేషన్ కు చేరుకుని పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు కేసును మరింత లోతుగా విచారిస్తున్నారు. —అక్షరదర్బార్, పరకాల



ఏర్పాట్లు పరిశీలిస్తున్న అధికారులు



# 20న మేడిగడ్డకు సీఎం



కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో కీలకమైన మేడిగడ్డ బ్యారేజీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 20వ తేదీన సందర్శించనున్నారు. కుంగిన పిల్లర్లకు సంబంధించి జరుగుతున్న మరమ్మతు పనులను, పునరుద్ధరణ చర్యలను ఆయన స్వయంగా పర్యవేక్షించనున్నారు. ఇటీవల నీటిపారుదల శాఖపై నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు యుద్ధ ప్రాతిపదికన రిపేర్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికలోని సిఫార్సుల మేరకు వర్షా కాలం ప్రారంభం కాకముందే కీలక పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. – అక్షరదర్బార్, కాటారం

05

- బ్యారేజీ మరమ్మతు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించనున్న రేవంత్ - నస్తూర్ పల్లి వద్ద బహిరంగ సభకు ఏర్పాట్లు

- పార్టీ కోసం కష్టపడిన నేతల పేర్లతో జాబితా రెడీ
- త్వరలో వెలువడనున్న ప్రభుత్వ ఉత్తర్వులు
- క్లారిటీ రావడంతో ఆశావాహుల్లో మొదలైన ఉత్కంఠ

# ముహూర్తం ఫిక్స్

- నామినేటెడ్ పోస్టుల భర్తీకి కాంగ్రెస్ పార్టీ నిర్ణయం

- సీఎం రేవంత్, మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ కీలక భేటీ
- పార్టీ బలోపేతం, టీపీసీసీలో నియామకాలపైనా చర్చ

05

తెలంగాణలో అధికార పక్షమైన కాంగ్రెస్ పార్టీలో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లు బుధవారం హైదరాబాద్‌లో సుదీర్ఘంగా సమావేశమయ్యారు. రాబోయే ఎన్నికలు, నామినేటెడ్ పదవుల భర్తీ, పార్టీ బలోపేతంపై ఈ ముగ్గురు నేతలు మ్యారథాన్ చర్చలు జరిపారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్ పదవుల భర్తీపై ఈ సమావేశంలో తుది కసరత్తు పూర్తయింది. పార్టీ కోసం కష్టపడిన సీనియర్ నేతలు, ఉద్యమకారుల జాబితాను సీఎం రేవంత్ రెడ్డి, మీనాక్షి నటరాజన్‌కు అందజేశారు. ఒకటి రెండు రోజుల్లోనే వీటికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది.

– అక్షరదర్బార్, హైదరాబాద్



## ఏసీబీకి చిక్కిన మున్సిపల్ ఏఈ

- రూ. 50 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా..

05



# యూత్ కాంగ్రెస్ 'మహా ధర్నా'ను విజయవంతం చేయాలి

- అమెరికాకు దేశ ప్రయోజనాల తాకట్టుపై పోరు
- పిలుపునిచ్చిన జిల్లా అధికార ప్రతినిధి బండ శ్రీకాంత్ పాణి

అక్షర దర్బార్, చిట్యాల: యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న 'మహా ధర్నా'కు పార్టీ శ్రేణులు భారీగా తరలి రావాలని జిల్లా యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి బండ శ్రీకాంత్ పాణి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన చిట్యాలలో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఇండో-యూఎస్ ట్రేడ్ డీల్ పేరుతో దేశ ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెడుతోందని విమర్శించారు. రైతులకు అన్యాయం చేస్తూ అదానీ వంటి కార్పొరేట్లకు మేలు చేసే ఈ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి నేతృత్వంలో జరిగే ఈ పోరాటంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లకొండ కుమార్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌తోనే ఆర్థిక రక్షణ

- మృతుడి కుటుంబానికి రూ. 5.40 లక్షల బీమా క్లైమ్ అందజేత

అక్షర దర్బార్, వెంకటాపూర్: ప్రతి ఒక్కరి జీవితానికి లైఫ్ ఇన్సూరెన్స్ అత్యంత అవసరమని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డీఎం వరప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీదారుడు మరణించిన జనగాం కుమార స్వామి కుటుంబానికి రూ. 5,40,000 క్లైమ్ చెక్కును నామినీ జనగాం శోభకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపద సమయంలో ఇన్సూరెన్స్ కుటుంబానికి ఆర్థిక రక్షణగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ యాదాంద్ల రాజు, డిస్ట్రిక్ మేనేజర్ ప్రశాంత్, డీఓ బండి నరసయ్య, రాజ్ కుమార్, మధు, రంజిత్, నవీన్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# హెల్మెట్ ధరించండి - సురక్షితంగా గమ్యం చేరండి

- ఎస్సై పరమేశ్వర్
- సర్పంచ్ కుక్కల సరోజన ఆధ్వర్యంలో గ్రామ యువత ప్రతిజ్ఞ

అక్షర దర్బార్, శాయంపేట: శాయంపేట మండలం తహరాపూర్ గ్రామంలో వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని శాయంపేట పోలీస్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అరైవ్–అలైవ్ (సురక్షితం – గమ్యానికి చేరండి)" రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమన్ని ఘనంగా నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కుక్కల సరోజన పిలుపు మేరకు ,గ్రామ యువత అధిక సంఖ్యలో పాల్గొని హెల్మెట్ ధరించి గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి మెయిన్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా యువత రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందడం సంతోషకరమని సర్పంచ్ కుక్కల సరోజన తెలిపారు.ఈ కార్యక్రమంలో శాయంపేట ఎస్.ఐ.శ్రీ జెక్కుల పరమేశ్వర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. మన భద్రత మన కుటుంబ భవిష్యత్తుకు అత్యంత ముఖ్యమని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రావుల శ్రీనివాస్, వార్డ్ సభ్యులు, మరియు ప్రాజెక్ట్ డైరెక్టర్ కుక్కల తిరుపతి, గ్రామ యువకులు బడుగు సునీల్, నిమ్మల రాజకుమార్, కొమ్ముల మల్లికార్జున్, గాజర్ల అజయ్, గోనెల రాజు, దాసరి నరేష్, బండారి రమేష్, సముద్రాల అనిల్, తాళ్ల రాజకుమార్, వాలుస పృథ్విరాజ్, కందగట్ల ప్రకాష్, గోనెల నాగరాజ్, కుక్కల రాజ్‌కుమార్, వాలుస తరుణ్, కుక్కల కుమార్, లోకాల బోయిన శివనాగేంద్ర, కుక్కల దేవేందర్, పంచాయతీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# గీతాంజలి పాఠశాలలో రోడ్డు భద్రతా అవగాహన సదస్సు

- నిర్లక్ష్యం ప్రాణాలకే ముప్పు.. నిబంధనలు పాటించాలి
- ఎంఈఓ కొర్ర సారయ్య ప్రిన్సిపాల్ రాజేష్ పిలుపు



అక్షర దర్బార్, నర్సంపేట: రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రాష్ట్ర పోలీస్ శాఖ ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో రోడ్డు భద్రతా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కొర్ర సారయ్య మాట్లాడుతూ.. హెల్మెట్ ధరించక పోవడం, అతివేగం, సీటు బెల్టు లేకపోవడం వంటి కారణాల వల్ల అనేక ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. రాజేష్ విద్యార్థులతో కలిసి పాఖాల రోడ్డు కూడలి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులు, బంధువులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని ప్రిన్సిపాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మత్స్య వేటలో విషాదం..

## కుటుంబానికి ఆర్థిక సాయం

- సాధు రాములు మృతిపై నాగారం గ్రామస్తుల సానుభూతి

అక్షర దర్బార్, పరకాల: పరకాల మండలం నాగారం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. చేపల వేటకు వెళ్లిన సాధు రాములు (55) ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందారు. సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ ఏరుకొండ రమాదేవి శ్రీనివాస్, ఉప సర్పంచ్ రజనీకర్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 25,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు కార్తీక్, బీఆర్ఎస్ నాయకులు చింతిరెడ్డి సాంబరెడ్డి, రవీందర్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొని మృతుడి కుటుంబానికి తమ సానుభూతిని తెలిపారు.



# స్నేహితుడి కుటుంబానికి తోడుగా '2010 టెన్త్' మిత్రబృందం

- మృతుడు సాధు రాములు కుటుంబానికి రూ. 37 వేల ఆర్థికసహాయం
- ఆపదలో అండగా నిలిచి స్నేహాన్ని చాటుకున్న మిత్రులు

అక్షర దర్బార్, పరకాల: చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన నిరుపేద మత్స్యకారుడు సాధు రాములు కుటుంబానికి ఆయన కుమారుడు గౌతమ్ స్నేహితులు అండగా నిలిచారు. 2010 సంవత్సరం పదో తరగతి మిత్రబృందం తమ చిన్ననాటి స్నేహితుడికి వచ్చిన కష్టాన్ని చూసి చలించిపోయి, ఆర్థికంగా సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. తమలో తాము చందాలు వేసుకుని సేకరించిన రూ. 37,000 నగదును గౌతమ్ కుటుంబానికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో రేణుక, స్వర్ణలత, మానస, మమత, స్రవంతి, రవళి, గండ్రకోట రాజు, శివ, నరేష్, సాగర్, జీవన్, రాకేష్, అనిల్, రాజ్‌కుమార్, మనోజ్, సురేష్, ఎల్లస్వామి, మధు, రవి, రమేష్ పాల్గొన్నారు.



# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి డా. సిరంగి సంతోష్ ఘన సన్మానం

- హన్మకొండలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ
- ముఖ్య అతిథిగా హాజరైన ఎన్. రామచందర్ రావు

అక్షర దర్బార్, పరకాల: భారత పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న "నారీ శక్తి వందన్ బిల్లు" (మహిళా రిజర్వేషన్ బిల్లు)కు మద్దతుగా హన్మకొండలో బీజేపీ మహిళా మోర్చా, యువ మోర్చా




ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావును బీజేపీ రాష్ట్ర నాయకుడు డా. సిరంగి సంతోష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. పర్యావరణ పరిరక్షణను కాంక్షిస్తూ ఆయనకు మొక్కను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

# ఏనుమాముల మార్కెట్‌లో రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- రైతు సంక్షేమ చైర్మన్ కోదండ రెడ్డికి సోమిడి శ్రీనివాస్ వినతి
- షెడ్లు, విశ్రాంతి భవనం, ఉచిత భోజన సదుపాయం కల్పించాలి

అక్షర దర్బార్, వరంగల్: ఆసియా ఖండంలోనే అతిపెద్దదైన ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌తో పాటు లక్ష్మీపురం పండ్ల, కూరగాయల మార్కెట్లలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌లో రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ చైర్మన్ కోదండ రెడ్డిని కలిసి మెమోరాండం సమర్పించారు. మిర్చి రైతుల కోసం షెడ్ల నిర్మాణం, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, ఉచిత టిఫిన్ మరియు భోజన సదుపాయం కల్పించాలని కోరారు. లక్ష్మీపురం మార్కెట్ అభివృద్ధికి 30 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని విన్నవించారు. దీనిపై కోదండ రెడ్డి స్పందిస్తూ.. సమస్యల పరిష్కార బాధ్యతను మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయికి అప్పగించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలతోనే మానసికోల్లాసం

- ముగిసిన టి-10 క్రికెట్ టోర్నీ
- బర్ల దేవదాస్ జ్ఞాపకార్థం మండల స్థాయి క్రీడలు
- విజేతలకు బహుమతులు అందజేసిన ఎస్సై రాజేష్ రెడ్డి

అక్షర దర్బార్, చెన్నారావుపేట: క్రీడలు మానసికోల్లాసంతో పాటు శారీరక దృఢత్వానికి తోడ్పడతాయని చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని నంబర్ వన్ కాలనీలో గత వారం రోజులుగా బర్ల దేవదాస్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు బర్ల శ్రీకాంత్ ఆర్థిక సౌజన్యంతో నిర్వహించిన టి-10 క్రికెట్ టోర్నీ బుధవారం ముగిసింది. ఈ టోర్నీలో 'చెన్నారావుపేట లెవెన్ తండర్స్' జట్టు ప్రథమ బహుమతి (రూ. 10,116), 'ఫ్రెండ్స్ యువజన సంఘం' ద్వితీయ బహుమతి (రూ. 5,116) సాధించాయి. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా బర్ల కార్తీక్ నిలిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కంది కృష్ణ చైతన్య రెడ్డి, నిర్వాహకులు బర్ల శ్రీకాంత్, బర్ల అరుణ, గ్రామ పెద్ద కొంకటి రవి, ఆకులపెల్లి నరేష్, నర్మెట్ట సాంబయ్య, వార్డు సభ్యులు ఈసంపల్లి ఐలయ్య, కొమ్ముల పూలబాబు, సంఘం అధ్యక్షులు సింగిరెడ్డి అనిల్, ఉపాధ్యక్షులు జంగిలి రాజేష్, వ్యవస్థాపక అధ్యక్షులు సాధు నర్సింగరావు, సాదు రాజు, నర్మెట్ట యాదగిరి, బొల్లెపల్లి మహేందర్, యూత్ బాధ్యులు జంగిలి ప్రదీప్, మందుల సాగర్, అజయ్, సుదర్శన్, ప్రవీణ్, సాత్విక్, ఈశ్వర్, ప్రజ్వల్, బబ్లు, బింటు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# చిట్యాలలో ఘనంగా 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా కార్యక్రమం

- మోడల్ స్కూల్‌లో వ్యాసరచన పోటీలు.. భారీ మానవహారం
- హెల్మెట్ ధరిద్దాం - ప్రాణాలు కాపాడుకుందాం: ఎస్సై ఈశ్వరయ్య



అక్షర దర్బార్, చిట్యాల: రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా బుధవారం చిట్యాల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించారు. చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్ ఆదేశానుసారం, ఎస్సై-3 ఈశ్వరయ్య పర్యవేక్షణలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా 'హెల్మెట్ ధరించడం - ప్రాణ రక్షణ' అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ట్రాఫిక్ నిబంధనలు, భద్రతా ప్రమాణాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు, పోలీసులు కలిసి భారీ మానవహారంగా ఏర్పడి, రోడ్డు భద్రతపై నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం నింపారు. ఈ సందర్భంగా ఎస్సై ఈశ్వరయ్య మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, విద్యార్థులు తమ తల్లిదండ్రులకు కూడా రోడ్డు నియమాలు పాటించేలా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై మధుసూదన్, హెడ్ కానిస్టేబుల్ చంద్రమౌళి, కానిస్టేబుల్స్ ఏ. సందీప్, పి. సందీప్, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# మరిపెడ మాకుల జాతరలో వైద్య శిబిరం

- డాక్టర్ గుగులోతు రవి



అక్షరదర్బార్,మరిపెడ: మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో జరుగుతున్న మాకుల జాతరను పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ గుగులోతు రవి పర్యవేక్షణలో ఈ శిబిరం కొనసాగుతోంది.ఈ సందర్భంగా డాక్టర్ గుగులోతు రవి మాట్లాడుతూ.. జాతరకు వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా, ప్రమాదాలు సంభవించినా తక్షణమే వైద్య సాయం అందించేందుకు ఈ శిబిరాన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. భక్తులు అనారోగ్యానికి గురైతే ఆలస్యం చేయకుండా శిబిరంలోని వైద్య సదుపాయాలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి,డాక్టర్ కిరణ్ సాగర్, ఏఎన్ఎంలు నాగమణి, శ్రీదేవి, నర్సబాయి మరియు ఆశా ఆరోగ్య కార్యకర్తలు పాల్గొని భక్తులకు వైద్య సేవలు అందిస్తున్నారు. శిబిరంలో అత్యవసర మందులు, ప్రాథమిక చికిత్స పరికరాలు అందుబాటులో ఉంచినట్లు ఆరోగ్య సిబ్బంది వెల్లడించారు.

# కొమురయ్యకు 'దళితరత్న' పురస్కారం



అక్షర దర్బార్ /ములుగు: ములుగు జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త ఎనగందుల కొమురయ్య కు 'దళిత రత్న' అవార్డు లభించింది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ ద్వారా ములుగు డివిజన్ అధ్యక్షుడిగా 2016లో కొత్త జిల్లాలు ఏర్పడిన అనంతరం భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షుడిగా, 2017లో నూతన జిల్లాగా ఏర్పడిన ములుగు జిల్లా అధ్యక్షుడిగా దళితులు,అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను గుర్తించి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి 2026 హైదరాబాదులోని రవీంద్ర భారతిలో మంగళవారం జయంతి ఉత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర జయంతి ఉత్సవాల కమిటీ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కో చైర్మన్ లు దొమ్మాటి సుదర్శన్ బాబు, అల్లిబిల్లి మహేందర్ ల చేతిలో మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు దుర్మార్టి సుదర్శన్ బాబు ఈ గౌరవాన్ని కల్పించారు. తన చేసిన సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసిన నిర్వాహకులకు షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ జాతీయ నాయకులు సీనపల్లి కొమరయ్య, మనోహర్, రాష్ట్ర నాయకులు ఎర్ర చంద్రమౌళి లకు అవార్డు గ్రహీత ఎనగందుల కొమురయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# బాలసదనంలోని పిల్లలకు వైద్య పరీక్షలు

అక్షర దర్బార్ /ములుగు : ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక (99 రోజుల ప్రత్యేక కార్యాచరణ) లో భాగంగా బుధవారం రోజున జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యంలో బాలసదనం లోని పిల్లలకు మరియు స్పాన్సర్షిప్ లబ్ధిదారులైన పిల్లలకు ములుగు ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె. ఓంకార్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదని, మన ఆరోగ్యమే మన కుటుంబానికి ఆనందమని తెలిపారు. ఈ వార్షిక వైద్య పరీక్షల ద్వారా పిల్లల ఆరోగ్య స్థితిగతులను అంచనా వేయడం జరుగుతుందని, తద్వారా ఏవైనా అనారోగ్య సమస్యలు గుర్తించినట్లయితే తగిన చికిత్స అందించి పిల్లలను ఆరోగ్యవంతులుగా మార్చడానికి వీలు కలుగుతుందని అన్నారు. ఈ ఉద్దేశ్యంతోనే వార్షిక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్ గారు ముఖ్యఅతిథిగా హాజరై బాలలకు ఆరోగ్య పరీక్షలు చేస్తూ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని వివిధ సంస్థలు బాలల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం అభినందనీయమని బాలల తల్లిదండ్రులు కూడా ఈ వైద్య పరీక్షల ద్వారా పిల్లల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఏమైనా సమస్యలు అన్నట్లయితే వెంటనే దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రులలో బాలలకు చికిత్సలు చేయించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాల సదనం సూపరింటెండెంట్ కావ్య, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఈ జ్యోతి, టీ సంధ్య, తిరుపతి, నరేష్, రాజు, బాలసదనం సిబ్బంది, ఆస్పత్రి వైద్యులు, ల్యాబ్ సిబ్బంది, పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి

- వాహనం నడిపేటప్పుడు తలకు హెల్మెట్ తప్పనిసరి
- వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు



అక్షర దర్బార్ వెంకటాపూర్ : రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని వెంకటాపూర్ మండల ఎస్సై చల్ల రాజు సూచించారు. ములుగు ఎస్పీ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని జవహర్ నగర్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు లక్ష్మీదేవి పేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రోడ్డు నియమాల పట్ల అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరూ తలకు హెల్మెట్లు ధరించాలని పేర్కొన్నారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు తలకు రక్షణగా హెల్మెట్ ఉపయోగపడుతుందని వివరించారు. అది వేగంగా వాహనం నడపవద్దని ప్రమాదానికి గురై కుటుంబానికి ఏలాంటి నష్టం కలిగించవద్దని వాహనాదారులకు సూచించారు. వాహనం నడిపేటప్పుడు త్రిబుల్ రైడింగ్, డిఫెన్స్ డ్రైవింగ్ చేయవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు




# మొక్కజొన్న కంకులతో ఇంటి నిర్మాణం

- గిర్నిబావిలో వినూత్న ప్రదర్శన
- బాయర్ డీకాల్బ్ 9217, 9247తో అధిక దిగుబడిపై అవగాహన
- డీలర్లు, రైతులను ఆకట్టుకున్న సృజనాత్మక ప్రచారం
- రైతులు అధిక దిగుబడి ఇచ్చే రకాలపై దృష్టి పెట్టాలి
- తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు.



అక్షర దర్బార్, పరకాల: గ్రామీణ వ్యవసాయ రంగంలో వినూత్న ప్రచారానికి గిర్నిబావి వేదికైంది. మొక్కజొన్న ప్రదర్శన క్షేత్ర సందర్శన కార్యక్రమంలో భాగంగా కంపెనీ ప్రతినిధులు మొక్కజొన్న కంకులతో ఇంటి ఆకారంలో నిర్మాణం చేసి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సృజనాత్మక అలంకరణను చూసిన డీలర్లు, రైతులు హర్షం వ్యక్తం చేస్తూ, ఇలాంటి కార్యక్రమాలు వ్యవసాయంపై ఆసక్తిని పెంచుతాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా బాయర్ కంపెనీ ప్రతినిధులు అశోక్ రెడ్డి, విక్రమ్, సతీష్, సాయి కృష్ణ మాట్లాడుతూ డీకాల్బ్ 9217, 9247 రకాల మొక్కజొన్న పంటలో బలమైన వేరు వ్యవస్థ, దృఢమైన కాండం, సమానంగా నిండిన కంకులు ఉండడం వల్ల అధిక దిగుబడి సాధ్యమవుతుందని వివరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ అధ్యక్షుడు, రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ బలమైన వేరు వ్యవస్థ కలిగిన హైబ్రిడ్ రకాలతో వడగాలులు, అకాల వర్షాలను తట్టుకొని మంచి దిగుబడి సాధ్యమవుతుందని చెప్పారు. రైతులు అధిక దిగుబడి ఇచ్చే రకాలపై దృష్టి పెట్టాలని సూచించారు.

ఏడీఏ దమోదర్ రెడ్డి మొక్కజొన్న సాగుపై విలువైన సూచనలు అందించగా, వరంగల్ ఏఓ రవీందర్ రెడ్డి, దుగ్గొండి ఏఓ శ్యామ్ హైబ్రిడ్ రకాలపై రైతులకు అవగాహన కల్పించారు. గత నాలుగు రోజులుగా ఈ వినూత్న ప్రచార కార్యక్రమాన్ని చుట్టుపక్కల గ్రామాల రైతులు వీక్షిస్తూ ప్రశంసలు కురిపించారు. కార్యక్రమంలో అనేక మంది డీలర్లు పాల్గొని ఉత్సాహంగా స్పందించారు.కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# తెలంగాణ ఉద్యమకారుల భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి

- ఈ నెల 18న జరిగే తెలంగాణ ఉద్యమ కారుల సదస్సును విజయవంతం చేయండి



అక్షర దర్బార్ శాయంపేట : శాయంపేట మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పొడి శెట్టి గణేష్ శాయంపేట మండల అధ్యక్షుడు ఇమ్మిడిశెట్టి రవీందర్ ఆధ్వర్యంలో శాయంపేట ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్ గారికి తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమకారుల భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పొడి శెట్టి గణేష్ శ్యాంపేట మండల అధ్యక్షులు ఇమ్మిడి శెట్టి రవీందర్ గారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న 542 గల సర్వే నెంబర్ భూమిలో ఎనిమిది గుంటల ప్రభుత్వ స్థలం కలదు అట్టి స్థలంలో ఉద్యమకారులకు సమావేశం పరుచుకొనుటకు సమావేశం ఏర్పాటు చేసుకొనుట కొరకు కమ్యూనిటీ హాల్ భవనానికి స్థలం కేటాయించాలని మండల కేంద్రంలో 200 పైగా తెలంగాణ ఉద్యమకారులు ఉన్నామని తెలంగాణ తెచ్చిన మాకు కనీస గౌరవం లేకుండా పోతుందని మాకు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేసుకొనుటకు ప్రభుత్వం స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం అదేవిధంగా ఈనెల 18వ తేదీన హైదరాబాదులో జరిగే ఉద్యమకారుల సదస్సును మండలంలో ఉన్న అందరూ ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గిద్ద మరి సురేష్, యూత్ జిల్లా అధ్యక్షుడు కొమ్ముల శివ, మండల కోశాధికారి కానుగుల నాగరాజు, బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ, టి యు ఎఫ్ జిల్లా నాయకులు రాయరాకుల మొగిలి, గిద్దె మారి రామన్న, రంగు మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# 20న మేడిగడ్డకు సీఎం

- బ్యారేజీ మరమ్మతు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించనున్న రేవంత్
- నస్తూర్ పల్లి వద్ద బహిరంగ సభకు ఏర్పాట్లు

అక్షరదర్బార్, కాటారం : కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో కీలకమైన మేడిగడ్డ బ్యారేజీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 20వ తేదీన సందర్శించనున్నారు. కుంగిన పిల్లర్లకు సంబంధించి జరుగుతున్న మరమ్మతు పనులను, పునరుద్ధరణ చర్యలను ఆయన స్వయంగా పర్యవేక్షించనున్నారు. ఇటీవల నీటిపారుదల శాఖపై నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు యుద్ధ ప్రాతిపదికన రిపేర్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికలోని సిఫార్సుల మేరకు వర్షాకాలం ప్రారంభం కాకముందే కీలక పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**- ముఖ్యమంత్రి పర్యటన ఉద్దేశం**

మేడిగడ్డ వద్ద కుంగిన పిల్లర్ల ప్రాంతంలో జరుగుతున్న డ్రిల్లింగ్, శాంపిల్ సేకరణ పనులను పరిశీలిస్తారు. పనుల నిరంతర పర్యవేక్షణ కోసం మేడిగడ్డ వద్ద ప్రత్యేక



బేస్ క్యాంపు ఏర్పాటుపై అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న అధ్యయనం, డిసెంబర్ నాటికి పూర్తి చేయాల్సిన పనుల షెడ్యూల్‌పై అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. ముఖ్యమంత్రి వెంట నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ఉండనున్నారు.

**- సభ ఏర్పాట్ల పరిశీలన**

రాష్ట్ర ముఖ్యమంత్రి మేడిగడ్డ పర్యటన నేపథ్యంలో 20న నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ బుధవారం పరిశీలించారు. సీఎం బహిరంగ సభ నిర్వహణకు అనువుగా ఉన్న కాటారం మండలం నస్తూర్ పల్లిలో సభా వేదిక, పార్కింగ్ సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, ప్రజలకు మౌలిక సదుపాయాలను అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ బాబు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ క్లీన్ స్వీప్

- కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ప్రజలు గుణపాఠం చెప్తారు
- వర్షాకాలంలో వరంగల్ నగరం చెరువును తలపిస్తుంది
- అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు

అక్షరదర్బార్, వరంగల్: రాబోయే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ క్లీన్ స్వీప్ చేస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ కు గుణపాఠం చెప్తారని అన్నారు. రాంచందర్ రావు బుధవారం వరంగల్ నగరంలో పర్యటించారు. వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన వరంగల్ లో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. వరంగల్‌ను స్మార్ట్ సిటీగా మారుస్తామని చెప్పి ప్రభుత్వం నిధుల విషయంలో నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. వర్షాకాలంలో నగరం చెరువును తలపిస్తోందని, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 'ఆరు గ్యారంటీలను' అమలు చేయడంలో విఫలమైందని ధ్వజమెత్తారు. రైతు భరోసా, రుణమాఫీ వంటి హామీలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని ఆరోపించారు. రాబోయే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధిస్తుందని, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు.

**- శాంతి భద్రతలు**

రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. బీజేపీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకోబోమని రాంచందర్ రావు హెచ్చరించారు. వరంగల్ అభివృద్ధికి కేంద్రం ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తోందని, ఆ నిధులకు రాష్ట్ర వాటా కలిపి వెంటనే పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో ఆయన వెంట బీజేపీ ముఖ్య నేతలు జి ప్రేమేందర్ రెడ్డి, గంటా రవికుమార్, సంతోష్ రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యేలు, స్థానిక బీజేపీ నాయకులు ఉన్నారు.



## సీఎం పర్యటనపై మంత్రి సమీక్ష

అక్షరదర్బార్, కాటారం: ఈ నెల 20న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మేడిగడ్డ పర్యటనను పురస్కరించుకొని కాటారం మండలం ధన్వాడలోని తమ నివాసంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి మేడిగడ్డకు చేరుకుని ప్రాజెక్టును పరిశీలిస్తారని, అనంతరం సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించి, తరువాత జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని వివరించారు.

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రత, రవాణా, హెలిప్యాడ్, పారిశుద్ధ్యం, తాగునీరు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాశ్ రెడ్డి, ఉపాధి హామీ పథకం రాష్ట్ర సభ్యులు దండు రమేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్



రాజబాబు, మహాదేవ పూర్ పీఏసీఎస్ చైర్మన్ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముహూర్తం ఫిక్స్

- నామినేటెడ్ పోస్టుల భర్తీకి కాంగ్రెస్ పార్టీ నిర్ణయం
- పార్టీ కోసం కష్టపడిన నేతల పేర్లతో జాబితా రెడీ
- త్వరలో వెలువడనున్న ప్రభుత్వ ఉత్తర్వులు
- క్లారిటీ రావడంతో ఆశావాహుల్లో మొదలైన ఉత్కంఠ
- సీఎం రేవంత్, మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ కీలక భేటీ
- పార్టీ బలోపేతం, టీపీసీసీలో నియమాకాలపైనా చర్చ

అక్షరదర్బార్, హైదరాబాద్ : తెలంగాణలో అధికార పక్షమైన కాంగ్రెస్ పార్టీలో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లు బుధవారం హైదరాబాద్‌లో సుదీర్ఘంగా సమావేశమయ్యారు. రాబోయే ఎన్నికలు, నామినేటెడ్ పదవుల భర్తీ, పార్టీ బలోపేతంపై ఈ ముగ్గురు నేతలు మ్యారథాన్ చర్చలు జరిపారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్ పదవుల భర్తీపై ఈ సమావేశంలో తుది కసరత్తు పూర్తయింది. పార్టీ కోసం కష్టపడిన సీనియర్ నేతలు, ఉద్యమకారుల జాబితాను సీఎం రేవంత్ రెడ్డి, మీనాక్షి నటరా



జన్‌కు అందజేశారు. ఒకటి రెండు రోజుల్లోనే వీటికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది.

**పునర్విభజనపై ధర్మపోరాటం**

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నియోజకవర్గాల పునర్విభజన అంశంపై ఈ భేటీలో సీరియస్‌గా చర్చించారు. జనాభా ప్రాతిపదికన కాకుండా, రాష్ట్ర జీఎస్‌డీపీ, అభివృద్ధిని ప్రాతిపదికగా తీసుకోవాలని, దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా పార్టీ పరంగా జాతీయ స్థాయిలో ఒత్తిడి తేవాలని నిర్ణయించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేశారు. ముఖ్యంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకున్న సాహసోపేత నిర్ణయాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని క్యాడర్‌కు దిశానిర్దేశం చేశారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణీలో పార్టీ కార్యకర్తలను భాగస్వామ్యం చేయాలని సీఎం సూచించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని సోషల్ మీడియా, పాదయాత్రల ద్వారా ప్రజలకు వివరించాలని మహేష్ కుమార్ గౌడ్ నేతలను కోరారు.

**సంస్థాగత మార్పులు**

టీపీసీసీలో కొత్త వర్కింగ్ ప్రెసిడెంట్లు, కార్యదర్శుల నియామకంపై మీనాక్షి నటరాజన్ ఆరా తీశారు. బూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేసేందుకు 'డిజిటల్ మెంబర్‌షిప్', 'శిక్షణా తరగతుల'పై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. దీంతో టీపీసీసీలో పదవి కోసం ఎదురు చూస్తున్న పార్టీ నేతలు తమ ప్రయత్నాలను వేగవంతం చేశారు. ప్రధానంగా నామినేటెడ్ పదవుల భర్తీపై క్లారిటీ రావటంతో ఆశావహుల్లో ఉత్కంఠ మొదలైంది. ఖాళీగా ఉన్న వివిధ రాష్ట్రస్థాయి కార్పొరేషన్ల చైర్మన్, డైరెక్టర్ పదవుల కోసం ఆశావాహులు పార్టీలోని తమ గాడ్ ఫాదర్లను ఆశ్రయిస్తున్నారు.

## ఏసీబీకి చిక్కిన మున్సిపల్ ఏఈ

- రూ. 50 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా..



అక్షరదర్బార్, హుజురాబాద్: కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపాలిటీలో అవినీతి చేప ఏసీబీ అధికారులకు చిక్కింది. బుధవారం సాయంత్రం హుజురాబాద్ మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) నుసం సుధాకర్ రెడ్డి ఓ కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. హుజురాబాద్ పట్టణంలో చేపట్టిన స్ట్రోమ్ వాటర్ డ్రెయిన్ పనులకు సంబంధించిన ఫైనల్ బిల్లులు మంజూరు చేసేందుకు, అలాగే మెజర్‌మెంట్ బుక్ లో వివరాలను నమోదు చేసేందుకు ఏఈ సుధాకర్ రెడ్డి రూ. 50,000 లంచం డిమాండ్ చేశారు. దీనిపై సదరు కాంట్రాక్టర్ సంతోష్ కుమార్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పథకం ప్రకారం రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు, బుధవారం హుజురాబాద్ ఆర్టీసీ డిపో చౌరస్తా వద్ద కాంట్రాక్టర్ నుంచి ఏఈ సుధాకర్ రెడ్డి రూ.50,000 నగదు తీసుకుంటుండగా మెరుపు దాడి చేసి పట్టుకున్నారు. ఏఈని అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు, ఆయనపై కేసు నమోదు చేసి కరీంనగర్ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.